REGD. NO. A. 18 విడి ప్రతి 0-20 న. పై శుక్రవారం 12-5-61

# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 33 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 19

# కావలివద్ద గూడ్సుప్రమాదం

విజయవాడనుండి మద్రాసువైపుకు వస్తుండిన గూడ్సుబండి 11 తేది మధ్యాహ్నం 11–30 గంటలకు కావలి సమీపం ముసునూరు–చేవూరు స్టేషన్లమధ్య ప్రమాదానికి గురియైనది. ఇంజను, 11 వ్యాగన్లు పట్టాలుతప్పినట్లు తెలుస్తున్నది. ప్రాణాపాయంలేదు. వ్యాగన్లలోని సరకులకు కొంతనష్టం ముండవచ్చునంటున్నారు.

11 తేది మధ్యాహ్నంనుండి మద్రాసు – విజయవాడలమధ్య సరాసరి రైల్వేరాకపోకలు లేవు. నిన్న జి. టి., జనతా, రేణిగుంటమీదుగా మరలించబడినవి. మెయిలు, ప్యాసింజరుబండ్లు మాత్రం యిటు చేవూరువరకు, అటు ఉలవపాడువరకు వచ్చి ఆగి, ప్రయాణీకులు యిటు అటు చేరవేయబడుతున్నారట. సదరన్ రైల్వే ఉన్నతాధికార్లు ప్రమాదస్థలానికివచ్చి విచారణ జరుపుతున్నారు. ప్రమాదకారణం తెలియదు. ఈ రోజు (12 తేది) జి. టి. ని నేరుగా నడిపించుటకు ప్రయత్నిస్తున్నారు. ఈరోజు డీలెక్సు రద్దయినది.

## హైదరాబాదు లేఖ

# శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిపై క్రమ శిక్షణ చర్యకు ఆలోచన?

★

## శ్రీ పల్లంరాజుతో మంత్రివర్గీయుల మంతనాలు

శ్రీ ఏ.సి. సుబ్బారెడ్డి గారిపై క్రమశిక్షణా చర్య తీసుకొనే విషయమై ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునితో ముఖ్యమంత్రి వర్గీయులు మంతనాలు సాగిస్తున్నట్లు తెలుస్తున్నది.

మంత్రివర్గ విస్తరణ వ్యవహారంలో, ముఖ్యమంత్రిపై ఆరోపణలు చేస్తూ కాంగ్రెసు అగ్రనాయకుడు శ్రీ ధేబర్ సుగూడా ఇటీవల శ్రీ సుబ్బారెడ్డి గారు రచ్చకీడ్చిన విషయం పాఠకులకు విదితమే.

ఇలాంటి ప్రకటనలు గావించటం పార్టీ అంతరంగిక విషయాలను బజారుపాలు చేయటంతో తుల్యమనీ, అనిశ్చంగా శ్రీ సుబ్బారెడ్డిగారు కాంగ్రెసు క్రమశిక్షణా నియమ నిబంధనలను ఉల్లంఘించినట్లుగా మంత్రి వర్గీయులు వ్యాఖ్యానిస్తున్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పల్లంరాజు గారు, పాతకాలపు కాంగ్రెసువాది కాబట్టి, అంటే అగస్టు విప్లవానంతర అధికార మార్కు గా, సత్యాగ్రహోద్యమాలమార్కు కావటంవల్ల అగ్రనాయకులను ఆడిపోసుకోవటం, అంతరంగిక వ్యవహారాలను వీధి కీడ్వడాన్ని సహించే వ్యక్తి గాదు. వారి యీ నైతిక ప్రాముఖ్యాలను ఆధారంగా తీసుకొని ముఖ్యమంత్రి వర్గీయులు ముందడుగు వేయబోతున్నట్లున్నది.

ఆంధ్రపత్రికలో శ్రీ మంతెన వెంకట్రాజు గారి ప్రకటన, ఆ ప్రకటనకు జవాబుగా గత బుధవారం శ్రీ ఏ. సి. రెడ్డి గావించిన ప్రతి ప్రకటన, శ్రీ కృష్ణప్ప రాయబారం, మంత్రి వర్గ విస్తరణ వ్యవహారాలలో ముఖ్యమంత్రి వైఖరిని సమర్థిస్తూ శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణ గారి 'జనవాణి' లేఖ వీటన్నింటిని "దస్తావేజులు" గా మంత్రి వర్గీయులు శ్రీ పల్లంరాజు గారికి దాఖలు చేశారనీ, వాటన్నింటిని పరిశీలిస్తే, శ్రీ సుబ్బారెడ్డిగారు సాధారణ కాంగ్రెసు గౌరవ మర్యాదలను అతిక్రమించినట్లు స్పష్టమౌతుందనీ వారు శ్రీ పల్లంరాజు గారికి వివరించారని తెలుస్తోంది.

ఈ సందర్భంలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, పబ్లిక్ వర్కుస్ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు గారలు గత 28 తేది శ్రీ పల్లంరాజు గారిని సందర్శించి, వారితో యీ విషయాలన్నీ చర్చించారనీ; అనంతరం ఆ మంత్రులిరువురూ జిల్లాలపర్యటనకు బయలు దేరినట్లు వినికిడి. ఆ మంత్రులు జిల్లాలపర్యటనుంచి రాజధాని నగరానికి తిరిగివచ్చేలోగానే శ్రీ పల్లంరాజు గారు ఒక ప్రకటన గావించటం గమనార్హం.

శ్రీ పల్లంరాజు గారు తమ ప్రకటనలో అగ్రనాయకులను రచ్చకీడ్వడాన్ని నిరసిస్తూ, క్రమశిక్షణారాహిత్యాన్ని సహించబోమని మందలించారు. శ్రీ పల్లంరాజు గారి ప్రకటన పట్ల జనాభిప్రాయాన్ని వేరేజు వేసినమీదట, తర్వాత చర్యకుపక్రమిస్తారని తెలుస్తోంది.

"మీపై క్రమశిక్షణచర్య ఏల గైకొనరాదు" అనే సంజాయిషీ నోటీసు కంటే ముందు శ్రీ సుబ్బారెడ్డిగారిని ప్రకటనాం

— కొరవ 12-వ పేజీలో

## 'ప్రదేశ్ కాంగ్రెస్‌కు అధికారంలేదు'

శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి గారిపై క్రమశిక్షణచర్య ప్రస్తావనను గూర్చి నెల్లూరులో విచారించగా, అలాంటిదేమీ వున్నట్లు లేదని; ఒకవేళ ఆ ఆలోచనవున్నా, వారు ఏ. ఐ. సి. సి. సభ్యులు కాబట్టి, వారిపై చర్య గైకొనవలసింది అఖిలభారత కాంగ్రెస్ సంఘమని, రాష్ట్ర కాంగ్రెస్‌కు అధికారంలేదని; అలాంటి చర్యకు ప్రదేశ్ కాంగ్రెస్ సిఫారసు చేయవలసివున్నా, మంత్రివర్గీయులకు రాష్ట్రకాంగ్రెస్ కార్యవర్గంలో మెజారిటీలేదని, అందువల్ల సుబ్బారెడ్డిగారిపై ప్రదేశ్ కాంగ్రెస్ చర్య దీసుకోదలచడం విఫలప్రయత్నంగా వుండగలదని చెబుతున్నారు. మంత్రివర్గీయులలో యిలాంటి ఆలోచనవుంటే, అది ఆంధ్రకాంగ్రెస్ అనైక్యతను మరింత తీవ్రతరం చేస్తుంది కాబట్టి, దానిని విరమించుకోడమే వివేకవంతంగావుంటుంది.

# చేనేత రాజకీయాలు

:x:

## తెలంగాణా సంఘ విలీనీకరణ వ్యవహారం

రాష్ట్రకాంగ్రెసు రాజకీయాలలో "ఉప్పాడ పూర్వాల సమస్య" యేర్పడిన ట్లుంటే "చేనేత రాజకీయాలు" ముందుకు ప్రోసుకవచ్చాయి, ఇంకా వస్తున్నాయి.

ఆంధ్రప్రదేశ్‌లో రెండు చేనేత సహకార సంఘాలున్నాయి. ఒకటి ఆంధ్రజిల్లాల ప్రాంతానికి, మరొకటి తెలంగాణా ప్రాంతానికి ఆధిపత్యం వహిస్తున్నాయి. ఆంధ్రసంఘం క్రింద ఏడెనిమిదివందల ప్రాథమిక సహకార సంఘాలువుండి, కాస్తో, కూస్తో లాభసాటి బేరం సాగిస్తున్నది.

తెలంగాణా సంఘంక్రింద నూరు, నూట యాభై అధీనసంఘాలువుండి, నష్టంమీద నడుస్తున్నది. 1956–57 లో యీ సంఘానికి రు 11 లక్షల 14 వేల రూపాయలు నష్టం వచ్చింది. ఇది గాక ఆ కాలంలో "కాలు బాకీలు" 'మూలాబాకీ వసూలు బకాయిలు' 'బినామీ ఋణాలు' అన్నీ కలిసి దాదాపు మరో మూడులక్షల యాభై వేల రూపాయలుంటుంది. ఇదంతా పోకాకీలక్రింద జమ వేసుకోవలసి–వేరని ఆడిటర్లు శిఫారసు చేశారట. ఈ పోకాకీలు చాలావరట్టుకు, ఆ కాలంలో యీ కేంద్రసంఘ వ్యవహారాల నిర్వహణకు బాధ్యుడైన యీనాటి మంత్రి యొక్కరు చొరవ తీసుకొని, నిష్పక్షణా రహితంగా ఋణాలు యివ్వటం, యిప్పించటం మూలకారణమనిన్నీ, ఈవ్యవహారంలో భాగస్వాములైన ఆనాటి డైరెక్టర్లందరిపై పర్యాప్తి జరగాలని కోఆపరేటివ్ డిపార్టుమెంటు శిఫారసు చేసిందనీ, ఆఫైలు పెండింగులో వుండగానే తన్నితే బూరెలమూకుడులో పడ్డట్లు, ఈ ఆరోపణలకు ఆలవాలమైన ఆ వ్యక్తి మంత్రియైనార్చాని, కాగితాలు కదలకుండా కుర్చీక్రిందనే పెట్టుకొని కూచుంటున్నారనీ తలుపుల కలువిధాల అనుకుంటున్నారు.

ఈలాంటి సొసైటీని కాస్తో, కూస్తో శక్తిప్తంగా నడుస్తున్న ఆంధ్ర సొసైటీలో కలపాలని యీనాటి లఘుపరిశ్రమలమంత్రి శ్రీ అక్మల్ ఖాన్ యత్నం చేస్తున్నారు. రాష్ట్ర చేనేత సహకారమండలిని సృష్టించి, దానిద్వారా యీ సాధింపుకోసం చూస్తున్నారు.

— కొరవ 7-వ పేజీలో.

.... నిర్మల ....

# కాఫీపొడి - కాఫీగింజలు

| రేట్ల వివరం : | | రూ. న.పై. |
|---|---|---|
| స్పెషల్ కాఫీపొడి | 400 గ్రాముల | 3—25 |
| ప్లాంటేషన్ కాఫీపొడి "A" | 400 గ్రాముల | 3—00 |
| హోటలు కాఫీపొడి | 400 గ్రాముల | 2—75 |

ప్యాకింగు 4 సైజులలో దొరుకును.

400 గ్రాముల, 200 గ్రాముల, 100 గ్రాముల, 50 గ్రాముల

| | | |
|---|---|---|
| నీలగిరి గుండు కాఫీగింజలు | 1 కిలో | 5—40 |
| " "A" బద్ద " | 1 కిలో | 5—10 |
| రోబస్టా గుండు కాఫీగింజలు | 1 కిలో | 3—90 |

పై ధరలపైన సేల్సుటాక్సు వేయబడదు

వ్యాపారస్థులకు మంచి కమీషన్ యివ్వబడును

గ్రాముల : నిర్మల ఫోన్ : 280

నిర్మల కాఫీ వర్క్సు

ట్రంకురోడ్డు—నెల్లూరు

# జిల్లాపరిషత్తు - పంచాయతీ సమితుల ఉద్యోగాలకు దరఖాస్తులు కోరబడినవి

## నెల్లూరు జిల్లా పరిషత్తువారి ప్రకటన

జిల్లాపరిషత్తు, పంచాయతీ సమితులకు సంబంధించిన యీ క్రింది ఖాళీలకు 31-5-1961 తేది లోపున దరఖాస్తులు తీసుకోనబడును. అర్హతలున్న అభ్యర్థులు తమ స్వంత ఖర్చులతో నెల్లూరు జిల్లాపరిషత్తు సెలక్షన్ కమిటీ సమక్షమున హాజరగుటకు సిద్ధముగా నుండవలయును. యెన్నికైన అభ్యర్థులు కావలసిన శిక్షణను, నిర్ణీత స్థలములో పొందవలయును. దరఖాస్తులు తెల్లకాగితముపై యీ క్రింది వివరములతో వుండవలయును.

(1) అభ్యర్థి పూర్తిపేరు (2) తండ్రిపేరు (3) ప్రస్తుతవిలాసము (4) ఖాయపు విలాసము (5) పుట్టిన స్థలము, తేది (6) విద్యార్హతలు (7) గత అయిదు సంవత్సరములలో అభ్యర్థి సంవత్సరము పైబడియున్న స్థలము, విలాసము (8) యిదివరకు వుద్యోగము వుండిన స్థలము - వివరములు:-

దరఖాస్తుదారుని సంతకము.

కవరుపై ఏ వుద్యోగమునకు దరఖాస్తు పంపబడినదో వ్రాయవలయును. యోగ్యతాపత్రముల నకలులు మాత్రమే బాధ్యతాయుతమైన అధికారి సంతకముతో జతపరచి పంపవలయును. విద్యార్హతలు, వయోపరిమితి మరి ఇతర నిబంధనలు పొందలగు వివరములు తెలిసికొనదలచినవారు యీ క్రింది సంతకదారునకు రూ. 0-15 న. పై. కవరు జతపరచి వ్రాతమూలకముగా అర్జీపంపిన జవాబు పంపబడును. ప్రతి అభ్యర్థి రూ 5/- లు ఏ గవర్నమెంటు ట్రెజరీలో గాని స్టేటుబ్యాంకులో గాని నెల్లూరుజిల్లా పరిషత్తుఫండుకు జమకట్టవలయును, లేక జిల్లాపరిషత్తు ఆఫీసులో స్వయముగా చెల్లించి క్రమమైన రశీదు పొందవలయును లేక పోస్టల్ ఆర్డరు, మనియార్డరు ద్వారా క్రింది సంతకదారునకు పంపవలయును. అట్లు చెల్లించిన రశీదును దరఖాస్తుతో చేర్చి పంపవలయును. షెడ్యూలు జాతులు, వర్గములు, వెనుకబడిన తరగతులకు చెందిన అభ్యర్థులు దరఖాస్తు రుసుము చెల్లించనవసరము లేదు. ఈ మూడు తరగతుల అభ్యర్థులు తహసీల్దారు గారివద్దనుండిగాని డిప్యూటీ తహసీల్దారు గారివద్దనుండి గాని పొందిన సర్టిఫికెటు పంపవలయును.

పై నిబంధనలకు అనుగుణ్యముగా నుండని దరఖాస్తులు అంగీకరింపబడవు. యిదివరకే ప్రభుత్వము, యితర స్థానిక సంస్థలలో వుంటున్నవారు వారి యజమానులద్వారా దరఖాస్తులను పంపవలయును.

నెల్లూరు
10-5-61

—పి. మల్లికార్జునం,
సెక్రిటరీ, జిల్లా పరిషత్తు - నెల్లూరు.

| వరుస నెం. | ఉద్యోగం పేరు | ఖాళీల సంఖ్య | జీతము—స్కేలు | తే 1-6-61 దిన వయస్సు | కనీస విద్యార్హతలు |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 1. | బి. టి; బి. యిడి లేక ఎల్. టి. ఉపాధ్యాయులు | | | | |
| | (అ) లెఖలు (పురుషులు—స్త్రీలు) | 20 | 90-4-110-5-155-7½-200 | 17 సం॥ పూర్తిఅయి 55 సం॥లోగా వుండవలెను. | బి. ఎ. లెఖలు మరియు బి. యిడి. |
| | (ఆ) సైన్సు (పురుషులు—స్త్రీలు) | 15 | డిటో | డిటో | బి. ఎ. లేక బి. యస్. సి. మరియు బి. యిడి. |
| | (ఇ) సోషల్ స్టడీస్ | 10 | డిటో | డిటో | బి ఎ, హిస్టరీ, ఎకనామిక్సు మరియు బి.యిడి. |

పూర్తి అర్హతలున్నవారికి పై స్కేలులో రు. 102 లు నుండి జీతము యివ్వబడును.

| వరుస నెం. | ఉద్యోగం పేరు | ఖాళీల సంఖ్య | జీతము—స్కేలు | తే 1-6-61 దిన వయస్సు | కనీస విద్యార్హతలు |
|---|---|---|---|---|---|
| 2. | సెకండరీగ్రేడు టీచర్లు (సెకండరీ స్కూళ్లకు) (పురుషులు—స్త్రీలు) | 20 | 50-3-92-4-120 | డిటో | సెకండరీ గ్రేడు లేక సీనియరు బేసిక్ ట్రైనింగులో వుత్తీర్ణులైనవారు. |
| 3. | సెకండరీగ్రేడు టీచర్లు (ఎలిమెంటరీ స్కూళ్లకు) | 90 | డిటో | డిటో | డిటో |
| 4. | ,, ,, (పురుషు స్కూళ్లకు) | 5 | డిటో | డిటో | డిటో పురుషు ట్రైనింగు ప్యాసై వుండవలెను. |
| 5. | తెలుగు పండితులు (గ్రేడు I) | 6 | 90-4-110-5-155-7½-200 | డిటో | భాషాప్రవీణ లేక విద్వాన్ ఫైనలుపరీక్షలు ప్యాసైనవారు, ఎస్.ఎస్.యల్.సి. దానికిసమానమైన అర్హతలుకలిగి ట్రైనింగు పొందిన వారు, లేదా సెకండరీ గ్రేడు ట్రైనింగు పొందినవారు |
| 6. | తెలుగు పండితులు (గ్రేడు II) (పురుషులు—స్త్రీలు) | 80 | 45-2-55-3-100-4-120 | డిటో | భాషాప్రవీణ లేక విద్వాన్ ఫైనలుపరీక్షలు ప్యాసైనవారు, మూడవఫారము లేక వాటికి సమానమైన అర్హతలుకలిగి ట్రైనింగు పొందినవారు లేదా హాయ్యరు గ్రేడు ట్రైనింగు పొందినవారు. |
| 7. | హిందీ పండితులు (గ్రేడు II) (పురుషులు—స్త్రీలు) | 30 | డిటో | డిటో | రాష్ట్రభాషా ప్రవీణ మరియు ప్రచారక్ ట్రైనింగు ప్యాసైనవారు లేక మూడవఫారము లేక హాయ్యరుగ్రేడు ట్రైనింగుప్యాసైనవారు |

—కొరవ 11-వ పేజీలో.

## నెల్లూరుముచ్చట్లు

(6-వ పేజీ కొరవ

పోస్టు 2 తేది యిర్విన్ క్లైవ్ పుత్రికవుడు తొలగించినట్లు తెలుస్తున్నది. ఈ తొలగింపు వల్ల నూతన జిల్లా అధికార్లకు అధికారయుతంగా ఏజెన్సీ లేవో అందవచ్చు. తిరిగా ఎన్నిక తేదీ కలెక్టరు నిర్ణయించవలసి వుంటుంది. బహుశా యీ ఎన్నిక 20 తేది ప్రాంతంలో వుండవచ్చు.

## నెల్లూరు సినిమాలు

శేష్‌మహాల్: భక్త జయదేవ
మ్యాటినీ: డాక్టర్ కోట్నిస్ (హిందీ)
రంగమహాల్: భార్యాభర్తలు
మ్యాటినీ: Town Thumb
విశాయక: పెండ్లిపిలుపు
శ్రీ లక్ష్మీ: మనసుపీసుడు
విజయమహాల్: పతీ మలోచన
వెంకటేశ్వర: కృష్ణప్రేమ
వాణీ: ప్యాసే పంఛి (హిందీ)
మ్యాటినీ: The Bell Book and the Candle
విజయలక్ష్మి: జయం మనదే

---

## చేనేత రాజకీయాలు

(మొదటిపేజీ కొరవ)

గాని సహకారసంఘాల సంలీనం అనేది మంత్రిగారి ఉత్తరువులతో గాని, మంత్రుల వ్యక్తియైన సలహామండలి శిఫారసులతో గాని జరిగేదిగాదనీ, ఈవిషయాలలో తుదినిర్ణయం సహకారసంఘాల సర్వసభ్య సమావేశాలదేనని "లీనీకరణ ప్రతికూలురు" అంటున్నారు.

అధికంగా నష్టంతో నడుస్తున్న సొసైటీని ఆ నష్టంతోపాటు సంలీనం చేసేకన్నా, లిక్విడేట్ చేసి, ఆంధ్ర సొసైటీ పరిపాలనాపరిధిని తెలంగాణాకుకూడా విస్తరింపజేస్తే సరిపోతుందని, అపుడు యీ "నష్టం భరింపు" గొడవే వుండబోదని "లీనీకరణ వ్యతిరేకులు" అంటారు. అదిగాక లీనీకరణకు వ్యవస్థాగతమైన, నిబంధనా సంబంధమైన చిక్కులుకూడా వున్నాయంటారు.

నష్టంతో నడుస్తున్న సొసైటీని లిక్విడేట్ చేసినందువల్ల పోయే ప్రతిష్టయేమీ వుండదనీ, అది తెలంగాణా చేనేత పనివారి నెత్తిమీద బరువును దించివేయుటమే అవుతుందనీ వారంటారు. ఉదాహరణగా "హాకా సొసైటీ లిక్విడేషన్" విషయం చూపుతారు.

ఇదిలా వుండగా తెలంగాణా సొసైటీ వ్యక్తిత్వం పోకుండావుంచేందుకు ఆఖరిప్రయత్నంకూడా జరిగి, అది విఫలమైనట్లు తేలింది. సొసైటీ నష్టాలు పూడ్చుకొనేందుకు, నిత్యావ్యాపారనిర్వహణకు అవసరమైన రు. 20 లక్షల రుణానికై రిజర్వుబ్యాంకుకు దరఖాస్తు పెట్టుకున్నారు. రాష్ట్రప్రభుత్వంకూడా 'హామీ' వుండటానికి అంగీకరించి, రుణాన్ని శిఫారసు చేసిందట. కాని రిజర్వుబ్యాంకు యీ శిఫారసును త్రిప్పికొట్టటమేగాక, బాకీలు ఎక్కువగావున్న యీసొసైటీ పునరుద్ధరణయ్యే ఆశ లేదనీ, దాన్ని లిక్విడేట్ చేయుటమే సరియైన చర్యయనీ రిజర్వుబ్యాంకు అధికారులు రాష్ట్రప్రభుత్వానికి శిఫారసు చేశారని తెలుస్తోంది.

ఈ విషయాన్ని బయటకు పొక్కనీకుండా గుంభనంగా, తెలంగాణా-ఆంధ్ర సొసైటీల లీనీకరణ అనే నినాదాల మోతా, ఆర్భాటాలతో, ముఖ్యం కప్పిపుచ్చుకొనే ప్రయత్నం జరుగుతున్నది. ఐతే యీ చర్య ఎంతవరకు ఎలా సఫలమౌతుందో చూడాల.

—రా. సై. వి.

## వార్తలు - వ్యాఖ్యలు

(2-వ పేజీ కొరవ)

కేగాని, ఈ కమిషన్ నివేదిక మూలంగా, ముఖ్యంగా వెనుకబడిన తెలంగాణా ప్రాంతానికి ప్రాణప్రదమైన ఆ ప్రాజెక్టుల నిర్మాణానికి అడ్డుపడడంలో కేంద్రవైఖరిని ఆంధ్రలోని అన్ని పార్టీలు, అందరు నాయకులు ముక్తకంఠంతో నిరసించారు. ఈ ప్రశ్నలో కేవలం కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం నిలువ యున్నదో చెప్పలేము. గుల్హాటీ కమిషన్ సిఫారసు ఏమైనా, శ్రీశైలం పోచంపాడు ప్రాజెక్టుల నిర్మాణానికి వెంటనే ఆమోదం పొందుటకు నిరంతర నిర్విరామ ఆందోళన సాగించడం ఆంధ్రప్రజల, ప్రజాప్రతినిధుల, ప్రభుత్వ కర్తవ్యం.

రెండు స్వతంత్ర దేశాలమధ్య అభివృద్ధి కార్యాలు వివాదరహితంగా, విజయవంతంగా జరిగిపోతున్నవి. ఒకే దేశంలో, ఒకే పార్టీ ప్రభుత్వాలున్న రాష్ట్రాలమధ్య పరస్పర సుహృద్భావం, సామరస్యం, సానుభూతి శూన్యంగావడం శోచనీయం. రాష్ట్రాల పునర్విభజన సమయంలో ఏర్పాటైన మండలాలు సక్రమంగా వ్యవహరించలేకపోయిన దుష్ఫలితం యీవివాదాలు. కేంద్రప్రభుత్వం వివిధ రాష్ట్రాలమధ్య ఉత్పన్నమయ్యే వివాదాలతో నిష్పక్షపాతంగా, ధర్మంగా వ్యవహరించడం, ఆ విధంగా వ్యవహరిస్తున్నట్లు నమ్మకం కల్గించడం కేంద్ర సమైక్యతదృష్ట్యా అవసరం.

---

## వ్యవసాయ కూలీలు

(2-వ పేజీ కొరవ)

### దుక్కి

స్వంత పనిముట్లతో దుక్కి దున్నితే రోజుకు మొదటిజోనులో నాలుగున్నర, రెండవజోనులో నాలుగు, మూడవజోనులో మూడురూపాయలు.

స్వంతపనిముట్లు లేకుండా దున్నితే మొదటి జోనులో రెండు, రెండవ జోనులో రూ. 1-12-0 లు, మూడవ జోనులో రూ. 1-8-0 లు.

### నాట్లు

నారుతీతకు రోజుకు మొదటి జోనులో రూ. 1-4-0 లు, రెండవ జోనులో రూ. 1-0-0, మూడవ జోనులో 0-14-0 లు.

### కలుపు తీత

ఒకటవజోనులో పురుషునికి 1-6-0, స్త్రీకి 1-0-0; రెండవజోనులో పురుషునికి 1-4-0, స్త్రీకి 0-14-0, మూడవజోనులో పురుషునికి 1-2-0, స్త్రీకి 0-11-0 (70 న. పై.)

### కోతలు, కుప్పలు

ఒకటవ జోనులో పురుషునికి 1-10-0, స్త్రీకి 1-4-0; రెండవ జోనులో పురుషునికి 1-6-0, స్త్రీకి 1-0-0; మూడవ జోనులో పురుషునికి 1-2-0, స్త్రీకి 0-11-0.

---

## విశాఖ ఎరువుల ఫ్యాక్టరీకి ప్యారీ కంపెనీకి లైసెన్సు

విశాఖపట్టణంలో రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీని స్థాపించేందుకు ప్రాథమిక చర్యలన్నీ పూర్తయినవి. మద్రాసులో వుండే విదేశీ వ్యాపారసంస్థయైన ప్యారీకంపెనీకి యీ ఫ్యాక్టరీని నెలకొల్పుటకు ప్రభుత్వం లైసెన్సు యిచ్చింది.

---

# నెల్లూరు జిల్లా పరిషత్తు వారి ప్రకటన

7—వ పేజీ కొరవ

| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
|---|---|---|---|---|---|
| 8. | సంస్కృత పండితులు (గ్రేడు I) | 5 | 90.4.110.5. 155.7½.200 | డిటో | సాహిత్యశిరోమణి, ఎస్. ఎస్. ఎల్. సి. లేక వాటికి సమానమైన అర్హతగలిగి, ట్రైనింగు పొందినవారు లేక సెకండరీగ్రేడు ట్రైనింగు పొందినవారు. |
| 9. | సంస్కృత పండితులు (గ్రేడు II) (పురుషులు-స్త్రీలు) | 5 | 45.2.55.3. 100.4.120 | డిటో | సాహిత్యశిరోమణి మరియు మూడవఫారము లేక దానికి సమాన అర్హత మరియు ట్రైనింగు పొందియుండవలెను. |
| 10. | డ్రాయింగు టీచర్లు | 20 | డిటో | డిటో | ఫ్రీహాండ్ అవుట్‌లైనుమోడలు డ్రాయింగులో హైయరుగ్రేడు టెక్నికల్ టీచర్లు సర్టిఫికేటు మరియు మూడవఫారము ప్యాసైయుండవలెను. |
| 11. | డ్రిల్లుటీచర్లు (పురుషులు మరియు స్త్రీలు) | 20 | డిటో | డిటో | ఫిజికల్ ఎడ్యుకేషను డిప్లొమా గలవారు లేక హైయ్యరు లేక లోయరుగ్రేడు సర్టిఫికేట్లు గలవారు. |
| 12. | సివింగు టీచర్లు | 10 | డిటో | డిటో | సివింగులో లోయరుగ్రేడు మరియు టెక్నికల్ టీచరు సర్టిఫికేటు మరియు మూడవఫారము లేక మద్రాసు టెక్స్‌టయిల్ ఇన్‌స్టిట్యూట్ వారి అర్హతాకోర్సు. |
| 13. | ఇంజనీరింగు యిన్‌స్పెక్టర్లు | 2 | 120.300 | డిటో | బి.యి. (మెకానికల్) లేక ఎల్.ఎమ్.యి. లేక ఎల్. ఇ. ఇ. |
| 14. | కమర్షియల్ యిన్‌స్పెక్టర్లు | 4 | 75.3.105.4. 125.5.150 | డిటో | కమర్షియల్ సబ్జక్టులలో హయ్యర్‌గ్రేడు మరియు టెక్నికల్ టీచర్ల సర్టిఫికేటు. |
| 15. | మ్యూజిక్ టీచర్లు (స్త్రీలు) | 3 | 41.2.61.3.85 | డిటో | ఇండియన్ మ్యూజికల్ డిప్లొమా పొందినవారు లేక మద్రాసు అన్నామలై యూనివర్సిటీవారి సంగీతభూషణ డిగ్రీగలవారు మరియు హయ్యరుగ్రేడు టెక్నికల్ టీచర్ల సర్టిఫికేటు పొందినవారు. |
| 16. | ఉర్దు టీచర్లు (గ్రేడు I) | 5 | 90.4.110.5.155 7½.200 | డిటో | అదీబి ఫజిల్, ఎస్. ఎస్. యల్. సి. లేక దానికి సమాన అర్హత మరియు ట్రైనింగుగాని లేక సెకండరీగ్రేడు ట్రైనింగుగాని పొందియుండవలెను. |
| 17. | ఉర్దు టీచర్లు (గ్రేడు II) | 5 | 45.2.55.3.100 4.120 | డిటో | అదీబి ఫజిల్; మూడవఫారము లేక దానికి సమాన అర్హత మరియు ట్రైనింగు ప్యాసై యుండవలెను. |
| 18. | కుట్టుపని (స్త్రీలు) | 2 | 41.2.61.3.85 | డిటో | యస్. యస్. యల్. సి. పూర్తియై టైలరింగులో డిప్లొమా మరియు టెక్నికల్ టీచరు సర్టిఫికేటుపొందినవారు. |
| 19. | బ్లాక్‌స్మిత్ అటెండరు | 2 | 30.1.50 | డిటో | కమ్మరంలో మంచిఅనుభవము లేక వర్క్‌షాపులో మంచి అనుభవము వుండవలెను. |
| 20. | సీనియర్ మెకానిక్ | 2 | 50.2.64.3.85 | డిటో | ఒకటవ ఫారము, మరియు టెక్నికల్ అనుభవముగల వర్క్‌షాపు యింజనీర్లు లేక అయిదేండ్లు అనుభవముగల ఆటోమెకానిక్. |
| 21. | జూనియర్ మెకానిక్ | 2 | 41.2.65 | డిటో | ఫ్యాక్టరీలో మంచి అనుభవం లేక మెటలు టర్నరుగా మంచి అనుభవము పొంది యుండవలెను. |
| 22 | హయ్యరుగ్రేడు వుపాధ్యాయులు | 230 | 35.1.40.2.60 | డిటో | ఎలిమెంటరీగ్రేడు లేక జూనియర్ బేసిక్ ట్రైనింగు ప్యాసైయుండవలెను. |
| 23 | ఉర్దూ టీచర్లు (ఎలిమెంటరీ స్కూల్సు) | 10 | డిటో | డిటో | వురుదు ఎలిమెంటరీగ్రేడు ప్యాసైయుండవలెను. |
| 24. | హెడ్ సివింగు టీచరు | 1 | 30.1.45 | డిటో | హెడ్ సివింగు లోయరుగ్రేడు మరియు టెక్నికల్ టీచరు సర్టిఫికేటు పొందియుండవలెను. |
| 25. | మెడికల్ ఆఫీసర్లు (అల్లోపతి) | 2 | 180.7½.210.10.290 15.350 | 18 సం॥ పూర్తిఅయి 27 సం॥లోగా వుండవలెను. | యమ్. బి. బి, యస్. లేక జి. సి. ఐ. యం. లేక యల్. యమ్. పి. లేక యల్. ఐ. యం. 'ఏ' క్లాసు రిజిస్ట్రేషను పొందియుండవలెను. |
| 26. | మెడికల్ ఆఫీసర్లు (ఆయుర్వేద) | 9 | 150.7½.210.10.250 | డిటో | జి. సి. ఐ. యం. లేక యల్. ఐ. యం. ఏ క్లాసు రిజిస్ట్రేషన్ పొందియుండవలెను. |
| 27. | కంపౌండర్లు (ఆయుర్వేద) | 6 | 41.2.65 | 18 సం॥ పూర్తిఅయి 30 సం॥లోగా వుండవలెను. | గవర్నమెంటు ఆయుర్వేద కాంపౌండరు డిప్లొమా పొందియుండవలెను. |

—కొరవ 12-వ పేజీలో.

